

# నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై చర్యలు: కలెక్టర్

**విశ్వంభర, నిజామాబాద్:** నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి.ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్?లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని సూచించారు. ప్రతి కేంద్ర నిర్వాహకులు రికార్డులను, రిపోర్ట్?లను క్రమం తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయవద్దని అధికారులను ఆదేశించారు. పీసీపీ ఎన్డీటీ చట్టంపై విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహించాలని కలెక్టర్? వైద్యాధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, పీవో సుప్రియ, శిఖర, డిప్యూటీ డీఎంహెచ్?వో అశ్విని, సమత, రెడ్?క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 1.2 కిలోల గంజాయి స్వాధీనం







**విశ్వంభర, నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ జూనియర్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులను పట్టుకున్నారు. వారి నుంచి 1.2 కిలోల గంజాయి, 6 మొబైల్ ఫోన్లు, బైక్? ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని సీపీ సాయిచైతన్య తెలిపారు. నిందితులు మహమ్మద్ అమ్జత్ అలీ (పెర్కిట్), మహమ్మద్ నయీం (పెర్కిట్), ఆద్నాన్ (ఆర్మూర్), చిల్వేరు మనోజ్ కుమార్ (కిసాన్?నగర్), జక్కుల గోవింద్ (బాల్కొండ), ఒక మైనర్?ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మరో నలుగురు మున్ని, వహీద్ సుల్తాన్, సోఫియాన్, మోసిన్ పరారీలో ఉన్నట్లు సీపీ వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి , బాల్కొండ ఎస్సై శైలేందర్, కానిస్టేబుళ్లు శంకర్, భారత్ గౌడ్, హోంగార్డ్ నవీన్‌లను నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య అభినందించారు.

# పార్టీని మరింత బలోపేతం చేయాలి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**విశ్వంభర. మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కందుకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. కందుకూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసి, గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఏ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటినుంచే చురుకుగా పనిచేసి పార్టీ విధానాలు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

## మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**విశ్వంభర, మహబూబాబాద్:** కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల, మహబూబాబాద్ పట్టణంలోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర) ను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేశారు, స్టడీ అవర్ లో జరుగుతున్న తరగతులను పరిశీలించారు, పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెంచాలని అన్నారు. నాణ్యమైన డైట్ మెనూ అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీ లో దృష్టి పెడతారని, అందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు మండలాలలో ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం వార్డెన్, ప్రిన్సిపల్ లకు తగిన సూచనలు జారీ చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పిల్లలకు డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు. తాజా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు, కూరగాయలను ఉపయోగించాలని, వంట సిద్ధం చేసిన తర్వాత కచ్చితంగా ఉపాధ్యాయులు రుచి చూసి పిల్లలకు అందించాలని అన్నారు. పిల్లలకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఆయన వెంట వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ఉన్నారు.



# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**విశ్వంభర, కామారెడ్డి :** అత్యధిక లాభాలు తెచ్చే ఆయిల్ పామ్ ఫార్మింగ్‌కు రైతులు ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు. పాల్వంచ మండల కేంద్రంలో శుక్రవారం హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పాల్వంచ మర్రి శివారులో మొక్కలు అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాతో తనకు చాలా అనుబంధం ఉందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రొడక్ట్స్ తయారు చేసే పెద్ద కంపెనీ హిందూస్తాన్ యూనిలివర్ కంపెనీ అని అందుకే ఈ జిల్లాలో ఆయిల్ పామ్ ఫార్మింగ్ బాధ్యత ఆ కంపెనీకి అప్పగించామన్నారు. రైతులు సంతోషంగా ఉండాలని, ఆ బాధ్యత కంపెనీ తీసుకోవాలని, రైతులకు సూచనలివ్వాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఆయిల్ పామ్ ఫార్మింగ్‌లో ఇతర పంటలు కూడా వేసుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతాంగానికి మేలు జరగాలని, ఈ పంటను వేసుకోవాలని రైతులకు సూచించారు. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రిని.. మంత్రి ఉత్తమ్, తాను కలిస్తే తెలుగు రాష్ట్రాల నుంచి దొడ్డు బియ్యం సేకరించలేమని చెప్పారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు బాధ్యత ఒక్కో జిల్లాలో ఒక్కొక్క కంపెనీకి ఇచ్చామని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. పంట కోసిన 24 గంటల్లో తరలిస్తారన్నారు.. ఆ బాధ్యత కంపెనీ వారిదేనని తెలిపారు. రూ.300 కోట్లతో సిద్దిపేటలో ఫ్యాక్టరీ నిర్మించామని, ఈ నెల 24 సీఎంతో ప్రారంభం చేయబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో టన్నుకు రూ.25 వేల ధర వచ్చేలా ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. హైదరాబాద్?కు దగ్గర ఉండడంతో కామారెడ్డి భవిష్యత్?లో ఆయిల్ పామ్? సాగుకు సెంటర్ కాబోతోందని అన్నారు. అత్యధిక లాభాలు ఇచ్చే ఆయిల్ ఫార్మింగ్ చేయడానికి రైతులు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు. రైతులు బాగుండాలని సీఎం ఆకాంక్ష అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి రైతులకు అందుబాటులో ఉండి అనుమానాలు నివృత్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు.

### అన్నదాతకు లాభాలు: పోచారం

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు ఉన్నాయని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పంట పండించే స్వేచ్ఛ రైతులకు ఉందని, ఏ పంట వేయాలో రైతులపై ఒత్తిడి ఎవరు చేయలేరన్నారు. రైతులను అప్పుల బారి నుంచి బయటపడేందుకు ఫలానా పంట వేయాలని చెప్పడం తమ బాధ్యత అని తెలిపారు. గతంలో ఆయిల్ పామ్? సాగులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉండేదన్నారు. మంత్రి తుమ్మల ప్రోత్సాహంతో ఖమ్మం జిల్లాలోని అశ్వరావు పేటలో 60 టన్నుల కెపాసిటీతో రూ.90 కోట్లతో ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారన్నారు. 20 వేల ఎకరాల్లో ఉన్న ఆయిల్ పామ్? నేడు లక్షా 50 వేల ఎకరాలకు వెళ్లిందన్నారు. అశ్వరావు పేటలో వచ్చే ఆయిల్ రికవరీ తర్వాత కేంద్ర ప్రభుత్వం రేట్ ఫిక్స్ చేసిందని పేర్కొన్నారు. ఈ పంట వేయడం ద్వారా ఖర్చులు పోగా ఎకరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల ఆదాయం ఉంటుందన్నారు. ఆయిల్ పామ్? సాగు?తో ఎలాంటి ఇబ్బంది లేదని, లాభంతో కూడిన పంటపై రైతులు ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, జిల్లా హార్టికల్చర్ అధికారిణి జ్యోతి, హిందూస్తాన్ యూనిలివర్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**విశ్వంభర, హనుమకొండ:** డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్నేహ శబరీష్ గృహ నిర్మాణ, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆయన పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించి.. అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ను పరిశీలించి నీటి సమస్యను అడిగి తెలుసుకు న్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ,ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి పరిశీలించి.. ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీ డబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం



మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉమారాణి



**విశ్వంభర, నిజామాబాద్:** నిజామాబాద్ నగర మేయర్‌గా ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ... "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది. నిజామాబాద్ పట్టణాన్ని అవినీతికి తావులేకుండా, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతాం. గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు ఇవాళ మేయర్ పీఠాన్ని అప్పగించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజామాబాద్‌ను అభివృద్ధికి మారుపేరుగా నిలుపుతాం అని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టానికి, ప్రజల ఆశీస్సులకు దక్కిన గౌరవం ఇది అని కొనియాడారు. "నిజామాబాద్ నగరం నా సొంత గడ్డ. ఇక్కడి ప్రతి గల్లీ సమస్య నాకు తెలుసు. ప్రభుత్వ సాయంతో, నిధుల కొరత లేకుండా చూస్తూ.. మౌలిక సదుపాయాల కల్పనలో నిజామాబాద్‌ను అగ్రగామిగా నిలబెడతాం.ఇక్కడ కేవలం పాలన మార్పు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు వస్తుంది," అని ఆయన అన్నారు. ?మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ? ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా మేయర్ పనిచేయాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మంత్రివర్గం, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిజామాబాద్ కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. మేయర్ ఉమారాణి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, కార్పొరేటర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్



**విశ్వంభర. మహేశ్వరం :** కందుకూరు పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాంకు నెదునూరు గేట్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వారిని తనిఖీ చేయగా, గంజాయి లభించింది. కూకట్‌పల్లిలో ఉంటున్న మల్లిశెట్టి దుర్గా మల్లికార్జున రాజు, రామావత్ మోద మహేష్ నుంచి 0.61 కిలోల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా చేసిన వ్యక్తి శాంతి పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీవన్ రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పరామర్శ



**విశ్వంభర, హైదరాబాద్:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురై ప్రకాష్ నగర్లోని కిమ్స్ సన్ షైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జీవన్ రెడ్డి అనారోగ్యం విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జగిత్యాల జిల్లా పర్యటనను వాయిదా వేసుకొని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**విశ్వంభర,మహబూబాబాద్:** కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రాతిమడుగు జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఆదేశాల మేరకు పోక్సో చట్టం, మహిళలు ,పిల్లలపై జరిగే నేరాలపై షీ టీం శుక్రవారం అవగాహన కల్పించింది. షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ మహిళల రక్షణకు షీ టీం పనిచేస్తుందని అన్నారు. మహిళలు, పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ర్యాగింగ్,కామెంట్ చేయడం, రాంగ్ కాల్ చేయడం, రాంగ్ మెసేజ్ చేయడం, మిస్ బిహేవ్ చేయడం, సామజిక మధ్యమాలలో ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఏ విదంగా అయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కె. జానయ్య,షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ పార్వతి రమేష్ ,యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, భరోసా సిబ్బంది జ్యోత్స్న, రేణుక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "ఉద్యమ మకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది"



**విశ్వంభర, రామన్నపేట:** ప్రభుత్వము ఉద్యమ మకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఈ నెలలోనే ఉద్యమకారులను గుర్తించడానికి సబ్ కమిటీ వేస్తారని జోగు అంజన్న తెలిపారు. శుక్రవారం అయన మాటాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు పోరాట ఫలితమే రాష్ట్రంలోని ఉద్యమకారులకు అందరికీ కోరికలు నెరవేరబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, రాష్ట్ర ఉద్యమ నాయకులు రెబ్బాసు రాములు , రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్, ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగన్న, ఎండి ఇమామ్ సాబ్, డాక్టర్ నకిరేకంటి అశోక్ , ఏలూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

**విశ్వంభర,మిర్యాలగూడ :** అల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గం అధ్యక్షులు కొర్ర నాగు నాయక్ అధ్యక్షతన ఈ నెల 23న నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గం గిరిజన సర్పంచులు, గిరిజన నాయకులతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నిర్వహించబోయే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గిరిజనుల ఐక్యతకు నిదర్శనంగా అందరూ కలిసి మెలసి నిర్వహించాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న గిరిజన నాయకులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

